# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## ధరణితో ఐదు నిమిషాల్లో రిజిస్ట్రేషన్..

బీఆర్ఎస్ రాక ముందు భూములు కొన్నా.. అమ్మినా రిజిస్ట్రేషన్ కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి ఉండేది. అందరూ పని వదులుకొని కామారెడ్డికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉండేది. అమ్మినోళ్లు, కొన్నోళ్లు.. మొత్తం పది మందిని తోల్కోని రిజిస్టర్ ఆఫీస్‌కు పొయ్యేవాళ్లం. ఒక్కోసారి అర్ధరాత్రి దాగా అక్కడే గడిచిపోయేది. తిండి తిప్పలు ఉండకుండె. ధరణి వచ్చిన తరువాత ఐదు నిమిషాల్లో రిజిస్ట్రేషన్ అయిపోతున్నది. భూమి అమ్మినోళ్లకు.. కొనేటోళ్లకు ఎలాంటి బాధలు లేవు. మండల్‌లోనే పని అయిపోతున్నది. అటుపోయి.. ఇటు వస్తున్నం. రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేస్తున్నరు.

**-సంకరి శ్రీనివాస్, రైతు, అడ్లూర్ ఎల్లారెడ్డి**



## ధరణితో దళారుల దందా బంద్..

కేసీఆర్ ప్రభుత్వం ధరణిని తీసుకురావడంతోనే దళారుల దందా మొత్తం బంద్ అయ్యింది. లేదంటే భూమి అమ్మాలన్నా.. కొనాలన్నా.. మస్తు పైసల్ అయ్యేటివి. ఎంత అడిగితే అంత బాకి తెచ్చి ముట్టజెప్పెటోళ్లు. పట్టా చేసుకునుడు అంటే.. ఊళ్లె నుంచి పది.. ఇరవై మందిని ఎంటవెట్టుకొని రిజిస్టర్ ఆఫీసుకు పోవుడు ఉంటుండె. వాళ్లకు తిండి, మందు కోసం మస్తు ఖర్చు అయితుండె. కేసీఆర్ సర్కారోళ్లు భూముల రిజిస్ట్రేషన్ కోసం ధరణిని తెచ్చుడుతోనే గా బాధలన్నీ పోయినయ్. చాయ్ పానీ ఖర్చులు తప్ప జేబులనుంచి రూపాయి కూడా బయటికి తీసుడు లేదు.

**-వడ్ల రవి కిశోర్, వడ్రంగి, అడ్లూర్ ఎల్లారెడ్డి**

## కాంగ్రెస్ నాయకులే పైరవీకారులు..

ధరణిని రద్దు చేస్తే పైరవీకారుల రాజ్యమే నడుస్తుంది. కాంగ్రెస్ నాయకులే పెద్ద దళారులు. గతంలో వ్యవసాయ భూమి పట్టా చేసుకోవాలంటే ముడుపులు ఇయాల్సివస్తుండే. రిజిస్ట్రేషన్ అయిన తర్వాత తహసీల్ ఆఫీస్ చుట్టూ పట్వారీ వెంట చెప్పులు అరిగే దాకా తిరిగేవాళ్లం. పైరవీకారులకు డబ్బులు ఇస్తే పని చేసేవారు. ఇప్పుడు పట్టా భూమి రిజిస్ట్రేషన్ చేయాలంటే నయాపైసా కూడా ఎవరికీ ఇయ్యకుంట పని అయిపోతున్నది. పది నిమిషాల్లో పట్టా మార్పిడి చేస్తున్నరు. ధరణితోని భూములు భద్రంగా ఉంటాయి.

**-పెద్దోళ్ల గంగారాం, బేగంపూర్**



# దగాకోరు కాంగ్రెస్

**రైతులను ముంచేలా కుట్రలు**

- అధికారంలోకి రాకముందే అన్నదాతల నోట్లో మన్ను పోస్తున్న వైనం
- రైతుబంధు నిలిచిపోయేలా 'హస్తం' పన్నాగం
- కాంగ్రెసోళ్లకు ఓటేస్తే.. మనగోతి మనమే తవ్వుకున్నట్లని రైతుల ఆవేదన
- రైతు సంక్షేమం.. కేసీఆర్‌తోనే సాధ్యం..
- రిస్క్ తీసుకోం.. కారునే గెలిపిస్తామని స్పష్టీకరణ

ధరణి

## కాంగ్రెస్ చిల్లర మాటలకు బుద్ధిచెప్తాం..

ధరణి వచ్చిన తర్వాతనే రిజిస్ట్రేషన్లు జల్దీ చేస్తున్నరు. తిరుగుడు లేకుండా మండల కేంద్రాల్లోనే సేవలు అందుతున్నాయి. దళారులకు పైసల్ ఇచ్చుడు లేదు. టైం వేస్ట్ ఐతలేదు. అలాంటిది ధరణిని తీసేసి బంగాళాఖాతంలో కలుపుతామంటున్న కాంగ్రెస్ చిల్లర మాటలకు తగిన బుద్ధి చెప్తాం. కాంగ్రెస్ నేతలు ధరణిపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు. వాళ్ల పాలనతో పట్వారీలు, తాశీల్దార్లు పెట్టిన తగువులాటలు ఇంకా నడుస్తున్నయ్. మస్తుమంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నరు. వేలకు వేలు లంచాలు ఇస్తెనే పనులు చేసెటోళ్లు. కేసీఆర్ వచ్చి ధరణి పోర్టల్‌తో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించారు.

**-బస్వరాజ్, తుప్‌దాల్, బిచ్కుంద మండలం**



## ధరణితో నిమిషాల్లో రిజిస్ట్రేషన్..

భూములు కొన్నా, అమ్మినా రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద సమయం వృథా కావడం లేదు. తహసీల్దార్ ఆఫీస్‌లోనే త్వరగా చేసేస్తున్నారు. ముందుగా మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకుని వెళ్తున్నం. ఆన్‌లైన్ చేసిన వారికి సమయం ప్రకారం రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే పట్టా పేపర్లు అందిస్తున్నారు. పాస్ పుస్తకం వచ్చిన వెంటనే వారం రోజుల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుబంధు, రైతుబీమా పథకాల్లో పేర్లు నమోదు చేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో రైతుకు చాలా బెనిఫిట్ అవుతున్నది. ఆఫీసులు, దళారులు, అధికారుల చుట్టూ చక్కర్లు కొట్టుడు లేదు. రైతుల క్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్‌నే రైతులు ఎన్నుకుంటారు.

**-రాథోడ్ సురేందర్ నాయక్, రైతు, యాచారం తండా**



## మన భూములకు కాంగ్రెస్ ఎసరువెడ్తది..

గతంలో కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు డబ్బులున్నోడు లంచాలు ముట్టజెప్పి గరీబోళ్ల భూములను రాసుకునేటోళ్లు. చేతుగుర్తు నాయకులే పెద్ద బ్రోకర్లు. ఎవడు పైసలిస్తే వాడిపేరుమీదికి భూమిని రాపిస్తుండ్రి. ఒకరి ఆస్తి మరొకరి పేరు మీద రికార్డుల్లో మారిపోతుండె. అమ్మేటప్పుడు.. కొనేటప్పుడు దొంగ రిజిస్ట్రేషన్లు అన్నీ బయట పడుతుండె. అప్పటి నుంచి లొల్లిలు షురూ అయితే సచ్చిందాకా పోకపోతుండె. ఉన్న అస్తి మొత్తం అమ్ముకొని పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగేది. ఇప్పుడు ధరణిని తెచ్చినంక రైతులు ప్రశాంతంగా ఉన్నరు. బెత్తెడు జాగా కూడా వేరోడి పేరు మీదికి పోతలేదు. కాంగ్రెస్ సర్కారు వస్తే మళ్లీ మన భూములకు ఎసరువెడ్తరు.

**-సాయిరాం, బిచ్కుంద**



## కాంగ్రెస్ వస్తే పట్వారీలను తెస్తరు..



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మళ్లీ పాత పట్వారీ వ్యవస్థను తెస్తరు. ఇక మొత్తం పాతకథనే. పట్టా పాస్‌బుక్కులను ఇండ్లళ్ల పెట్టుకొని రోజూ తిప్పిస్తరు. దళారులు పుట్టుకొస్తరు. డబ్బులు గుంజి ఇల్లంతా గుల్ల చేస్తరు. అధికారులు ఊరుకుంటరా.. వాళ్లకు కూడా డబ్బులు ఇవ్వాల్సి ఉంటది. సాక్షులను తోలుకొని రోజంతా రిజిస్టర్ ఆఫీస్ దగ్గరనే పడి ఉండాలె. ఎన్ని తిప్పలు పడాలె. ధరణి పోర్టల్‌తో ఇప్పుడు సులభంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నరు. రూపాయి కూడా ఖర్చు కావడంలేదు. తహసీల్ ఆఫీసుకు పోయిన వెంటనే పిలిచి మరీ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. గంట లోపల పట్టా పేపర్లు చేతికి అందిస్తున్నారు. ధరణి పోర్టల్‌ను తొలగిస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే భూములకు భద్రత ఉండదు.

**-వంగిటి రమేశ్ రెడ్డి, రైతు, సదాశివనగర్**

## రిజిస్ట్రేషన్ అంటే చెప్పులు అరిగిపోతుండె..



ఒకప్పుడు పటేండ్లు.. పట్వారీల చేతులల్లనే భూముల రిజిస్ట్రేషన్ ఉండేది. వాళ్లు చెప్పిందే లెక్క. పట్టా పాస్ బుక్కుల కోసం రిజిస్టర్ ఆఫీసు, పట్వారీల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోయేవి. దళారులు వచ్చి పైసల్ అడుగుతుండె. అయినా ఒక్క పని కూడా సక్కగ చెయ్యకుండె. వాడి భూమి వీడిపేరుమీదికి.. వీడి భూమి వాడి పేరుమీదికి ఎక్కిస్తుండె. మళ్ల మళ్ల తిరుగుడు ఉంటుండె. మన భూమి మనపేరుమీదనే ఉండాలంటే దేవునికి దండం పెట్టుకుంటుంటిమి. ధరణిని తీసుకురావడంతోనే రిజిస్ట్రేషన్ చాలా ఈజీగా అయిపోతున్నది. రూపాయి ఖర్చు అయితలేదు. ధరణిని తీసేస్తే మన భూములు మనకు దక్కవు. కాంగ్రెస్‌తో జాగ్రత్తగా ఉండాలె.

**-కుమ్మరి రాజలింగం, రైతు, అడ్లూర్ ఎల్లారెడ్డి**